01ATP29F_01ATP29F.qxd 29-03-2024 PM 11:05 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 30 మార్చి 2024 పేజీలు : 04


# అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ



అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, మార్చి 29, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అంబిక లక్ష్మీనారాయణను అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. 1965 సంవత్సరంలో హిందూపురంలో జన్మించిన ఈయన బిఎస్సి వరకు చదివారు. ఆయన తండ్రి కీ॥శే॥ చలపతి ఎసిటివోగా పని చేశారు. తల్లి లక్ష్మీకాంతమ్మ ఈ మధ్య కాలంలోనే పరమపదించారు. భార్య శ్యామల దేవి డిగ్రీవరకు చదవగా, కూతురు పావని ఎంటెక్, అల్లుడు విశ్వకాంత్ ఆస్ట్రేలియాలో ఎంఎస్ చేశారు. కుమారుడు దీక్షిత్ మెడిసన్ చేస్తున్నారు. 2009లో హిందూపు రం అసెంబ్లీ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచి ఓటమి పాలయ్యారు. తదనానంతరం స్థానిక తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ వ్యవహారాల్లో క్రియా శీలకంగా వ్యవహరిస్తూ వి ా ం ద ా వ ్ర ర ం అ ె ం బ్లీ నియోజకవర్గంలో పార్టీ విజయానికి విశేషమైన కృషి చేస్తూ వచ్చారు. ఎమ్మెల్యే బాలకృష్ణకు అత్యంత సన్నిహితంగా మెలుగుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలుశ్రమిస్తూ వచ్చారు. హిందూపురం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురి ఆదరాభిమానాలు చూరగొన్నారు. ముఖ్యంగా ఉచిత మెడికల్ క్యాంపులు, ఉచిత ఆంబులెన్స్ సౌకర్యం, నిరుద్యోగుల కోసం వివిధ సంస్థలను ఆహ్వానించి జాబ్ మేళాను నిర్వహించడం, నిరుపేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక చేయూత కల్పించడం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అహుడా ఛైర్మన్‌గా పనిచేశారు. రాష్ట్రంలో వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణకై వాల్మీకి సేవాదళ్ స్థాపించి దానికి అధ్యక్షుని హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకులనుచైతన్య పరుస్తూ ఎస్టి సాధన కోసం పలు సదస్సులు నిర్వహించి వాల్మీకి బోయల సంక్షేమం కోసం పరితపించారు. రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి బోయలలో అందరికీ ఈయన సుపరిచితుడే. అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా ప్రకటించడం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు. ప్రస్తుతం అనంతపురం పార్లమెంట్ బరిలో వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా మాజీమంత్రి పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణను నిలుపగా, టిడిపి తరఫున అంబిక లక్ష్మీనారాయణను బరిలోకి దింపారు. ఇరువురూ కూడా శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన వారే. కురుబకులానికి చెందిన శంకర నారాయణ ధర్మవరం వాసి కాగా, వాల్మీకి బోయ కులానికి అంబిక లక్ష్మీనారాయణ హిందూపురం వాసి. అనంతపురం జిల్లాలో వైఎస్ఆర్‌సిపి, టిడిపిలో నువ్వానేనా అన్నట్లు ఉండగా, ఈ పార్లమెంట్ పరిధిలో అత్యధిక సంఖ్యాకులైన వాల్మీకి కురుబ సామాజిక వర్గాలకుచెందిన వ్యక్తులను ఆయా పార్టీలు బరిలోకి దింపడం విశేషం.

# జన సంద్రంగా మారిన బ్రహ్మసముద్రం

- అమిలినేని సురేంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికిన బ్రహ్మసముద్రం నాయకులు
- అవిర్భావదినోత్సవంకు బారీగా తరలి వచ్చిన ప్రజలకు,కార్యకర్తలు





గజమాలతో స్వాగతం పలికిన నాయకులు, కార్యక్రమంలో మాట్లాడుతున్న సురేంద్రబాబు

**బ్రహ్మసముద్రం, మార్చి 29 ప్రభాతవార్త,** మండల కేంద్రానికి మెదటిసారి అడుగుపెట్టి కళ్యాణదుర్గం తెలుగుదేశంపార్టీ ఎంయల్ఎ అభ్యర్తి అమిలినేని సురేంద్రబాబుకు కార్యకర్తలు, నాయకులు పూలవర్షం గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రలో పార్టీ అవిర్భావదినోత్స వంను సందర్బంగా 5మండలాల కార్యకర్తలు,నాయకులు పెద్దఎత్తున పాల్గోన్న సభకు తెలుగుదేశం మండల కన్వీనర్ శ్రీరాములు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో పలువురు మండల నాయకులు మాట్లాడుతూ కళ్యాణదుర్గం లోనే అత్యంత వెనుకబడిన మండలం మన బ్రహ్మసముద్రం మండలంఅని అన్నారు. మండలానికి జీవనాడిఅయిన భైరవానితిప్ప ప్రాజెక్టుకు సాగునీరు అందిస్తే

మిగతా 4 లో...

# నేడే అనంతలో వైఎస్ జగన్ బస్సు యాత్ర

- నేడెక్కడ సభలు లేవ్..! - అంతా రోడ్‌షోనే - క్రిష్ణమరెడ్డిపల్లిలో నైట్ ఆల్ట్ - రేపు బస్సు యాత్రకు బ్రేక్



**అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికల కురుక్షేత్రంలో భాగంగా వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం అనంతపురం జిల్లాలో చేపట్టను న్నారు. బస్సు యాత్ర విజయవం తా నికి ఆయా నియోకవర్గాల వైసీపీ నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. గుంతకల్లు, శింగన మల, అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల మీదుగా బస్సు యాత్ర కొనసాగనుంది. శనివారం రోజు ఎక్కడా జిల్లాలో సభలు పెట్టడం లేదని రోడ్ షోలు మాత్రమే కొనసాగుతాయని సమాచారం. ఈస్టర్‌పండుగను పురస్కరించుకుని ఆదివారం బస్సు యాత్రకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బ్రేక్ ఇవ్వనున్నారని, సోమవారం యదావిధిగా శ్రీ సత్యసాయి జిల్లాలో కొనసాగుతుందని వైసీపీ వర్గాల ద్వారా అందిన సమాచారం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం కర్నూలు జిల్లాలో పర్యటన ముగించుకుని అనంతపురం జిల్లా సరిహద్దులో గుత్తి ప్రాంతానికి 4 గంటల సమయంలో చేరుకుంటారు. గుత్తి, పామిడి, కల్లూరు, తపోవనం, మండల కేంద్రమైన రాప్తాడుల్లో రోడ్‌షోలు నిర్వహిస్తూ ఎస్కే యూనివర్సిటీ సమీపంలోని క్రిష్ణమరెడ్డిపల్లెకు శనివారం రాత్రి చేరుకుంటారని సమాచారం. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకుని బస్సు సయాత్రకు బ్రేక్‌వేసి సోమవారం క్రిష్ణమరెడ్డిపల్లి నుంచి బత్తలపల్లి, ముదిగుబ్బ , కదిరిలలో రోడ్‌షోలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బత్తలపల్లిలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని, కదిరిలో ముస్లిం మైనార్టీలు ఏర్పాటు చేసే ఇఫ్తారు విందులో పాల్గొంటారని సమాచారం. ఇందులో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రను విజయవంతం చేయడానికి గుంతకల్లు వైసీపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, శింగనమల వైసీపీ అభ్యర్థి వీరాంజినేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, అనంతపురం అర్బన్ వైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డిలు వారివారి నియోజక వర్గాల్లో బస్సు యాత్రలు విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు.

# కొలిక్కి వచ్చిన టిడిపి అభ్యర్థుల జాబితా

- ఇక అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లే.. - పలు చోట్ల అసంతృప్తులు - ఇక ఎన్నికల ప్రచారమే..



అంబికా లక్ష్మీనారాయణ



దగ్గుపాటి ప్రసాద్



గుమ్మనూరు జయరామ్

**అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అనంతపురం లోక్ సభ, అనంతపురం అర్బన్ అసెంబ్లీ, గుంతకల్లు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను అధికారికంగా తెలుగుదేశం పార్టీ శుక్రవారం అధికారికంగా ప్రకటించడంతో సస్పెన్స్ వీడింది. జిల్లాలోని 14 శాసన సభ స్థానాలకు రెండు లోక్ సభ స్థానాకలు ఇటు వైసీపీ, అటు టీడీపీలు అభ్యర్థులను ప్రకటించడంతో రెండు పార్టీల అభ్యర్థులు ఎన్నికల గోదాంలోకి దిగనున్నారు. ధర్మవరం శాసనసభ స్థానాన్ని బిజెపి టిడిపి, జనసేన పొత్తులోభాగంగా బిజెపికి కేటాయించగా జిల్లాలో జనసేనకు ఎక్కడా అవకాశం లభించలేదు. అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి అభ్యర్థిగా హిందూపురం ప్రాంత టీడీపీ నాయకులైన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన అంబికా లక్ష్మీనారాయణకు టికెట్ కేటాయించారు. అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి తరుపున మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. చివరి నిమిషంలో టికెట్ దక్కక పోవడంతో

మిగతా 3 లో...

# గుంతకల్లు బరిలో గుమ్మనూరు..!

- ఎట్టకేలకు గుంతకల్లు టిడిపి అభ్యర్థి ప్రకటన - జయరాం వైపే అధినేత మొగ్గు
- స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని జితేంద్రగౌడ్‌పై ఒత్తిడి - రెండు మూడు రోజుల్లో తుదినిర్ణయం ప్రకటిస్తానన్న మాజీ ఎమ్మెల్యే




**గుంతకల్లు, మార్చి 29 ప్రభాతవార్త** గుంతకల్లు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఎంపికకు అధిష్టానం తెరదించింది. గత కొన్ని రోజులుగా చెక్కర్లు కొట్టిన పలు ఊహాగానాలకు టిడిపి అధినేత చంద్రబాబు శుక్రవారం ముగింపు పలికారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన చివరి జాబితాలో మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం చోటు దక్కించుకుని గుంతకల్లు నియోజకవర్గం బరిలో నిలిచారు.

పలు అడ్డంకులు ఎదురైనా అధినేత గుమ్మనూరు వైపే మొగ్గు చూపడం విశేషం. టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కు భంగపాటు తప్పలేదు. దీంతో ఆయన అనుచరులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ స్థానిక టిడిపి కార్యాలయం ముందు చంద్రబాబు చిత్రపటాన్ని దహనం చేశారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో జితేంద్రగౌడ్ ముఖ్య నాయకులు, కార్య కర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. చంద్రబాబు తమను గుర్తించక పోవడం బాధాకరమన్నారు. పక్క జిల్లా వారిని తీసుకొచ్చి ఊడిగం చేయమంటే చేయ దానికి బానిసలం కాదంటూ అసహనం వ్యక్తం చేశారు. టికెట్ రానందుకు బాధగా వున్నా కార్యకర్తలకు అండగా వుంటానని భరోసా ఇచ్చారు. పార్టీ ముఖ్యనాయకులు జితేంద్రగౌడ్‌ను స్వతంత్రనఅభ్యర్థిగా పోటీ చేయాలని ఒత్తిడి తెచ్చారు.

దీంతో ఆయన రెండు మూడు రోజుల్లో తుది నిర్ణయం ప్రకటిస్తానని చెప్పారు. ఇదిలా వుండగా 1994లో స్వర్గీయ గాదె లింగప్ప, సాయినాథ్‌గౌడ్‌లు టిడిపిలో వుండగా సాయినాథ్‌గౌడ్‌కు అధిష్టానం టికెట్ నిరాకరించింది. దీంతో ఆయన పార్టీపై అసంతృప్తి చెంది గాదె లింగప్పపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. అలాగే అన్న బాటలోనే జితేంద్రగౌడ్ పయనించి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే పరిస్థితి ఎలా వుంటుందోనని పలువురు చర్చించుకుంటున్నారు.

# ఎన్నిక దూరమైంది..ఖర్చు భారమైంది..!

- గతంతో పోలిస్తే 40 శాతం అధికం - బుజ్జగింపులకు, ఫిరాయింపులకు రూ. లక్షల ఖర్చు





ఎన్నికల ప్రచారంలో తెదేపా అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి, ఎన్నికల ప్రచారంలో వైకాపా అభ్యర్థి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రి,మార్చి29,ప్రభాతవార్త:** తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నికల సందడి ఊపందుకుంది. అభ్యర్థిత్వం ఖరారు కాకముందే ప్రధాన పార్టీల అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు ప్రచారాలు మొదలు పెట్టారు. వివిధ రూపాల్లో ఓటర్లను కలుసుకునేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఏప్రెల్ మూడో వారంలో పోలింగ్ ఉంటుందన్న అంచనాతో..అందుకు అనుగుణంగా అభ్యర్థులు ఊరూరా ఇంటింటికి తిరిగారు. అయితే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. రాష్ర్టంలో మే 13న పోలింగ్..జూన్ 4న లెక్కింపు జరగనున్నట్లుగా ప్రకటించడంతో పోలింగ్‌కు ఇంకా 45 రోజుల గడువు ఉండటంతో అప్పటి వరకు ప్రచారం

మిగతా 4 లో...

# నేటి రథోత్సవంలో అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టండి



డిఐజికు పూల బొకేను అందజేస్తున్న ఆలయ ఈఓ వెండిదండి శ్రీనివాసరెడ్డి

- రథోత్సవం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎస్పీ
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడండి
- స్వామివారిని దర్శించుకునే విధంగా చర్యలు తీసుకోండి
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు
- లక్ష్మీనరసింహాస్వామిని దర్శించుకున్న డిఐజి ఎస్పీలు

వివరాలు 3 లో....

# పెన్షన్ల పంపిణీ అత్యంత జాగ్రత్తగా చేపట్టాలి

- జిల్లాలో ఎక్కడా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ ఉల్లంఘన జరగరాదు
- పిడిఎస్ బియ్యం పంపిణీలో ఎంసిసి ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 29 ప్రభాతవార్త** జిల్లాలో సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలవుతోందని పెన్షన్ల పంపిణీ, పిడిఎస్ బియ్యం పంపిణీలో ఎక్కడా ఎంసిసి ఉల్లంఘన జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పెన్షన్ల పంపిణీ, పిడిఎస్ బియ్యం పంపిణీ, ఉపాధి హామీ పనులు, మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలు తదితర అంశాలను జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఎస్ఒ శోభారాణి, ఇతర నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, కమీషనర్లు, డిఎల్‌డిఒలు, తదితరులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 5వతేదీలోపు చేపట్టనున్న పెన్షన్ల పంపిణీలో ఎన్నికల కమీషన్ సూచనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. పెన్షన్ల పంపిణీలో నగదు తీసుకెళ్లే సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలును దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు వారి పరిధిలోని సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లు, వార్డు అడ్మినిస్ట్రేటీవ్ సెక్రటరీలు, పంచాయతీ సెక్రటరీలు ఒక ఆథరైజేషన్ లెటర్ ఇవ్వాలన్నారు. పెన్షన్ల పంపిణీలో

మిగతా 3 లో...

# టిడిపి ఎమ్మెల్యే టికెట్ల ప్రకటనతో భగ్గుమన్న అనంత

- అర్బన్ టికెట్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి కేటాయించనందుకు నిరసనగా భగ్గుమన్న కార్యకర్తలు
- జిల్లా పార్టీ కార్యాలయం అద్దాలు ఫర్నీచర్ ధ్వంసం ఫ్లెక్సీలు కాల్చి వేత - పార్టీ క్యాడర్ మొత్తం రాజీనామా





నిరసనలు వ్యక్తం చేస్తున్నదృశ్యాలు



సొమ్మసిల్లి పడిపోయిన టిడిపి మహిళా నాయకురాలు

**అనంతపురం అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త** తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల తుది జాబితా ప్రకటనతో అనంతపురం ఒక్కసారి భగ్గుమన్నది. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించనందుకు నిరసనగా శుక్రవారం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకుని పార్టీ కార్యాలయం ధ్వంసం చేసి కాల్చివేశారు. అనంతపురం అర్బన్ టికెట్ దగ్గుపాటి ప్రసాద్‌కు కేటాయిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రకటించగానే పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అనంతపురంజిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు నివాసానికి చేరుకుని అక్కడ నిరసనలు తెలియజేశారు. అక్కడ స్కూటర్ ధ్వంసం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీ నివాసులు కారణమంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు శాపనార్థాలు పెట్టారు. అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఉన్న పార్టీ జెండాలను, సూపర్ సిక్స్

మిగతా 3 లో...




02ATP27_02ATP27.qxd 29-03-2024 PM 10:57 Page 1



## చెక్‌పోస్టును తనిఖీ చేసిన డిఎస్పీ...

**రాయదుర్గం, మార్చి 29 ప్రభాతవార్త:**



తనిఖీలు నిర్వహిస్తున్న డిఎస్పీ

పట్టణ సమీపంలోని ఆంధ్ర సరిహద్దు గాలిమారెమ్మ దేవాలయం వద్ద ఉన్న చెక్‌పోస్టును కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి, వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ కర్ణాటక నుండి అక్రమంగా ఎవరైనా మద్యం, డబ్బులు తరలించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట రూరల్ సీఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**కంబదూరు,మార్చి 29,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని సి అండ్ ఐజి మిషన్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఉపవాసంలో ఉంటూ చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ జెమ్స్ మాట్లాడుతూ మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి,త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు.క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో అధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి సెక్రటరీ దినకర్,జాయింట్ సెక్రటరీ ప్రభుదాస్,ట్రెజరర్ జాన్ మనోహర్,జాయింట్ ట్రెజరర్ పాల్,కమిటీ సభ్యులు విజయ్ కుమార్,జాకోబ్,జకర్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరికలు

**- పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో..**

**బెలుగుప్ప, మార్చి 29 ప్రభాతవార్త**



టిడిపిలోకి చేరుతున్న వైకాపా వారికి కండువాలను కప్పుతున్న శ్రీనివాసులు

మండల కేంద్రంలో తాండాకు చెందిన ఆరు కుటుంబాలు కవుకుంట్ల ఎమ్మెల్యే పయ్యావుల కేశవులు సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపి నుంచి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయడం వల్ల ఆయన ప్రవేశపెట్టిన పథకాలపై ఆకర్షితులై అయ్యామని మన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతారని వారు తెలిపారు. ఈ తెలుగుదేశంలో చేరిన వారు రూత్లానాయక్, చంద్రనాయక్, భాస్కర్‌నాయక్, మంజునాథనాయక్, అశోక్‌నాయక్, కుమ్మరి రామాంజినేయులు తదితరులు అందులో భాగంగా బెలుగుప్పకు చెందిన సీనియర్ నాయకులు కంచు రాముడు, మాజీ సర్పంచు వన్నూరుస్వామి, లక్ష్మీబాయి, రామచంద్రనాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం...

**రాయదుర్గం, మార్చి 29 ప్రభాతవార్త:**



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగుతమ్ముళ్ళ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో టిడిపి జెండా ఎగురవేసి, ఎన్‌టిరామావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర కుర్ని సాధికారత కన్వీనర్ టంకశాల హనుమంతు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కడ్డిపుడి మహబూబ్‌బాషాలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామరావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 42ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించామన్నారు. తెలుగువాడి ఆత్మగౌరవం నిలబెట్టడానికి పార్టీ స్థాపించిన మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు పేర్కొన్నారు. టిడిపి పార్టీ ఆవిర్భావంతోనే ఎన్‌టిఆర్ రాష్ట్ర ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొని రావడం, ఆయనకు ఆయనే సాటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, కౌన్సిలర్ కురుబ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్ బండి భారతి, వై.వెంకటేశులు, బంగి శంకర్, కాలవ సన్నన్న, నాయకులు తిప్పేస్వామి, జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు మల్లి, పైతోట అంజి, కావలి రవి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శుభ శుక్రవారం

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న పాస్టర్

ఘనంగా శుభ శుక్రవారం సిలువలో ఈ లోక కళ్యాణార్థం బలియగాన్ని నేరవేర్చిన యేసు క్రీస్తు ఆయన ప్రేమ, త్యాగం, క్షమగొప్పవి.. పస్టార్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు, సువర్తికులు చల్లా కిషోర్ చౌదరి. శుభ శుక్రవారం యేసుక్రీస్తు సిలువలో పలికిన 7 మాటలులో మొదటి మాట తండ్రి వీరేమి చేయు చున్నారో వీరికి తెలియదు కనుక వీరిని క్షమించుడి అని ఫలికిన మాట ప్రపంచాన్ని తల్లకిందలు చేసిన మాట మహాత్మ గాంధీని ఆకర్షించిన మాట అని వివరించారు. బాధ్యత కలిగి కుటుంబం పట్ల చూపించిన ప్రేమ నేటి తరం వారు తల్లిని తండ్రిని ముదిమియందు నిర్లక్ష్యం చేయకండి, వృద్ధాశ్రమలు లేని సమాజం రావాలి,క ఆవాలి కోడళ్లు బిడ్డలు తల్లి దండ్రులను ప్రేమించిచూసుకునే మనసు ఉండాలి యేసు క్రీస్తు అలా తన తల్లిని ప్రేమించారు. మనం కూడా అలా ఉండాలి అని కోరారు. మిగిలిన మాటలు పాస్టర్ డిఎన్.పాల్, డి యేసయ్య, రవి, చార్లెస్, సునీల్, రూపేష్, మాటలు వివరించారు. ఈ కార్యక్రమం లోచర్ల రాజశేఖర్‌చౌదరి, అర్థర్ బాబు, రోజ్లీ, రాజేష్, జోసెఫ్, కిషోర్, బంగ్లా ప్రసాద్, శాంతమ్మ, విద్యుల్లత, సుశీలమ్మ, శాంతి, భాగ్య, సెలిన చౌదరి, ప్రెస్కిల్లా, నయో, కళ్యాణి, సుధ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**బొమ్మనహాళ్, మార్చి 29 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో కర్ణాటక మధ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు కణేకల్లు సెబ్ అధికారులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన రుద్రప్ప అనే వ్యక్తి కర్ణాటక మద్యం తీసుకువచ్చి విక్రయిస్తుండగా అతని నుండి 41(90ఎంఎల్)టెట్రా ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నామన్నారు. రుద్రప్పను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సెబ్ అధికారులు పేర్కొన్నారు.

## వైకాపా నాయకుల విస్తృత ప్రచారం

**కుందుర్పి,మార్చి 29 ప్రభాతవార్త**



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి మండలంలో శుక్రవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్యర్థి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, పెనుకొండ ఎమ్మెల్యే, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో వివరించడమేకాకుండా టిడిపి, జనసేన, బిజెపి కూటమికి ఎందుకు ఓటు వేయకూడదో వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణం కల్పిస్తాం... స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.... డిఎస్పీ

**డి.హీరేహాళ్, మార్చి 29 ప్రభాతవార్త:**



గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం



గ్రామస్థులతో మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీనివాసులు.

ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని డి.హీరేహాళ్, ఓబుళాపురం, మురడి, కల్యం తదితర గ్రామాల్లో సమస్యాత్మకంగా ఉన్న ప్లాగ్ మార్చ్ కేంద్ర సాముద బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు డి.హీరేహాళ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. ఈ కవాతు ద్వార ప్రజల్లో భరోసా నింపామన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సీఐ జె.ప్రసాద్‌బాబు, ఎస్సైలు గురుప్రసాద్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వరులులతో పాటు సిబ్బంది మరియు బిఎస్ఎఫ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు మనోజ్‌కుమార్, రాజన్‌త్యాగి, కుల్దీప్ సింగ్‌రాథోడ్‌లు మరియు 60మంది సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం...

**డి.హీరేహాళ్, మార్చి 29 ప్రభాతవార్త:**



జెండా ఆవిష్కరిస్తున్న చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ 43ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇన్‌చార్జ్ నాగల్లి రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి మాట్లాడుతూ 42సంవత్సరాల క్రితం దరాలుల చేతుల్లో ఈ రాష్ట్రం ఉండేదని, ఆ రోజు స్వరీయ నందమూరి తారక రామారావు బడుగు, బలహీన వర్గాలకు చట్టసభల్లో సమాన హక్కు కల్పించాలని, చట్ట సభలకు బీసీలు,ఎస్టీ, మైనార్టీలు అందరూ కూడా చట్టసభల్లో కూర్చోవాలని చెప్పి గొప్ప ఆలోచనలతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించడం జరిగిందన్నారు. ఈ రోజు రాష్ట్రంలో బీసీలకు, మైనార్టీలకు, ఎస్సీ, ఎస్టీలకు అవకాశం వచ్చాయంటే అది కేవలం నందమూరి తారకరామారావు పుణ్యమేనన్నారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని పార్లమెంటరీ అధ్యక్షుడు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, డి.హీరేహాళ్ మండలంలో కాలవ శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలించుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు...

**కణేకల్లు, మార్చి 29 ప్రభాతవార్త:**



గుడ్‌ఫ్రైడే వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

మండల కేంద్రంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను వ్రరక్కరించుకొని శుక్రవారం కణేకల్లు టౌన్‌లో సీయోను ప్రార్థన మందిరం చర్చిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థన కార్యక్రమంలో వదలాది మంది విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు కావడంతో విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ఫాస్టర్ రెవరెండ్ సాకే మత్తయ్య, డేవిడ్ ఫాస్టర్ దైవసందేశం చేశారు. ఏసు శిలువ వేయబడిన తర్వాత తన చివరి ఏడు మాటల గురించి మనము పాపముల విషయమై చనిపోయి నీతి విషయమై జీవించినట్లు, ఆయన తానే తన శీరర మందు మన పాపముల మ్రానుమీద మోసుకెనెను, ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందితిరి, ఆయనను సిలువలో వేసిన, ఆయన కొట్టిన కొరడా దెబ్బల గురించి, ఆయన శరీరంలో కారిన రక్తం గురించి, మొదలగు విషయాన్ని మరోసారి గుర్తు చేస్తూ విశ్వాసులకు వివరించారు. ఈ సందర్భంగా ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు. అదే విధంగా ప్రార్థన కార్యక్రమం అనంతరం వివిధ గ్రామాలను వచ్చిన విశ్వాసులందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లోని అనేక చర్చిల్లో కూడా గుడ్‌ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్స్, చర్చి పెద్దలు, యూత్ కమిటి సభ్యులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యలయంలో ఘనంగా పార్టి ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**- ఎన్టీఆర్ విగ్రాహనికి నివాళులు అర్పించిన తెలుగు తమ్ముళ్లు**

**పుట్టపర్తి టౌన్ మార్చి29 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలుగు తమ్ముళ్లు

తెలుగుదేశం పార్టి 42వ ఆవిర్బావదినోత్సవ వేడకలు పుట్టపర్తి టిడిపి కార్యలయంలో ఘనంగా జరిగాయి.టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జై ఎన్టీఆర్ జై చంద్రబాబు,జై తెలుగుదేశం అని నినాదాలు చేశారు.ఎన్టీఆర్ ఆశయాలను సాధిస్తాం చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు.పేదల కోసం పుట్టిన పార్టి తెలుగుదేశం అని బడుగు,బలహిన వర్గాలకు పెద్దపీట వేసిన పార్టి తెలుగుదేశం పార్టి అన్నారు.అన్న ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అని నమ్మిన వ్యక్తి అని తెలిపారు.ఇప్పటికి పార్టి స్థాపించి 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి కార్యలయాలతో పాటు కొండకమర్ల టిడిపి కార్యలయాలలో పార్టీ జెండాను ఎగురవేసి అవిర్బావ వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.పుట్టపర్తి మండల నాయకులు వాల్మీకి రామాంజినేయులు, కన్వీనర్‌లు విజయ్‌కుమార్,బెస్త చలపతి, మహమ్మద్ రఫీ,ఓబులేసు,పుల్లప్ప, శ్రీరామ్‌రెడ్డి, శ్రీరామ్‌నాయక్, బొమ్మయ్య, అంబులెన్స్ రమేష్,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైసిపితోనే సంక్షేమం

**-బాలంపల్లిలో భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు**

**హిందూపురం, మార్చి 29 ప్రభాతవార్త**



ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థులు



ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

వైసిపి ఆధ్వర్యంలో మండలంలోని బాలంపల్లిలో శుక్రవారం పెద్దఎత్తున ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మలను గెలిపించాలని కోరుతూ బాలంపల్లి, జంగాలపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రాజారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్, నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, అబ్దుల్‌గని, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌ఛైర్మన్ జబీవుల్లా, కొటిపి హనుమంతరెడ్డి, నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, మండల కన్వీనర్ రాము, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు శ్రీసూగూరు ఆంజనేయస్వామి, శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సిఅండ్ఐజి మిషన్ చర్చి, మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వారి వద్ద ఆశీర్వాదం తీసుకుని ప్రచారం చేపట్టారు.

## అంబికాకు ఎంపి టికెట్ రావడంతో హర్షం

**- బాలయ్యకు థ్యాంక్స్ చెప్పిన అంబికా**

**హిందూపురం, మార్చి 29 ప్రభాతవార్త**



బాలయ్యను కలిసిన అంబిక

వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణకు అనంతపురం పార్లమెంట్ టిడిపి టికెట్ రావడంతో స్థానిక పార్టీ శ్రేణుల్లో, వాల్మీకుల్లో హర్షం వ్యక్తమవుతోంది. అంబికా వర్గీయులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాగా హైదరాబాద్‌లో శుక్రవారం బాలకృష్ణ నివాసానికి వెళ్లి అంబికా లక్ష్మినారాయణ పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హిందూపురం, మార్చి 29 ప్రభాతవార్త**



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హిందూపురంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, పట్టణ అధ్యక్షులు రమేష్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సందోహం నడుమ శ్రీచౌడేశ్వరిదేవి పునఃప్రాణప్రతిష్ఠ

**-నవగ్రహ హోమాలు**



పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీచౌడేశ్వరిదేవికి పూజలు నిర్వహించిన దృశ్యం

**లేపాక్షి, మార్చి 29 ప్రభాతవార్త**

మండలంలోని చోళసముద్రం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి పునఃప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం పండితుల మంత్రోచ్చారణ నడుమ ఉదయం 5 గంటలకు వేద పారాయణంతో శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటలకు వినాయకుని ప్రార్థనలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం నవగ్రహ హోమాలు, అష్టదిక్పాలక హోమం, విశ్వకర్మ, పంచ బ్రహ్మ హోమము, లలిత అష్టోత్తర హోమము, దుర్గా హోమము, జయ హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారికి బలిదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని యాగకర్తలు లేపాక్షి ఆలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ రామానందన్, ఎన్ఆర్ఐ కేశవమూర్తిలు నిర్వహించారు. శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి పునఃప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానందన్ దంపతులు శ్రీచౌడేశ్వరిదేవి తల్లికు ఒడిబియ్యం అందచేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చోళసముద్రం గ్రామానికి చెందిన పెద్దలతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## అంబికాకు ఎంపి టికెట్ కేటాయించడం పట్ల లేపాక్షిలో సంబరాలు

**లేపాక్షి, మార్చి 29 ప్రభాతవార్త**



టపాసులు పేల్చుతున్న తేదేపా నాయకులు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంబికా లక్ష్మినారాయణకు తెలుగుదేశం పార్ట అధిష్టానం అనంతపురం పార్లమెంట్ సీటును కేటాయించడం పట్ల లేపాక్షిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌కుమార్, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, చిన్న ఓబన్న, డైరీ శ్రీరాములు, డిష్ మంజు, ఎన్‌బికె మూర్తి, బుల్లెట్ రవి, టిడిపి నాయకులు, వాల్మీకి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో 150 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు..!

**- పెరిగిన 4 పోలింగ్ కేంద్రాలతో 263కు చేరిన పోలింగ్ కేంద్రాల సంఖ్య**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**




నియోజకవర్గంలో 150 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 259 పోలింగ్ కేంద్రాలు ఉండగా తాజాగా మరో 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో వాటి సంఖ్య 263కు చేరింది. విడపనకల్లు మండలంలోని 51 పోలింగ్ కేంద్రాల్లో 21 పోలింగ్ కేంద్రాలను, వజ్రకరూరు మండలంలోని 51 పోలింగ్ కేంద్రాల్లో 24 పోలింగ్ కేంద్రాలను, ఉరవకొండ మండలంలో 80 పోలింగ్ కేంద్రాల్లో 52 పోలింగ్ కేంద్రాలను, బెలుగుప్ప మండలంలోని 47 పోలింగ్ కేంద్రాల్లో 30 పోలింగ్ కేంద్రాలను, కూడేరు మండలంలోని 34 పోలింగ్ కేంద్రాల్లో 23 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఇదివరకు జరిగిన ఎన్నికల్లో ఆయా పోలింగ్ కేంద్రాల్లో 90శాతం వరకు పోలింగ్ జరిగి ఉండటం, 75శాతం ఓట్లు ఒకే అభ్యర్థికి పోలై ఉండటం, ఒకే చోట 4 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న పోలింగ్ కేంద్రాలను అధికారులు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలుస్తోంది. 1,450 ఓట్లు దాటిన పోలింగ్ కేంద్రాలను విడగొట్టి కొత్తగా 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ రోజు వెబ్ కాస్టింగ్‌తోపాటు మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ, గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

## టీడీపీకు సీనియర్ కార్యకర్త నెరమెట్ల తిప్పారెడ్డి రాజీనామా

**- జేసీ పవన్‌కు ఎంపీ టికెట్టు ఇవ్వకపోవడంపై మనస్తాపం**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీకు మండల పరిధిలోని నెరమెట్ల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త తిప్పారెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతపురం పార్లమెంటు సీటును పార్టీ సీనియర్ నాయకులు జె.సి.పవన్‌కుమార్‌రెడ్డికు ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అందులో పేర్కొన్నారు.

## ఏప్రిల్ 1 నుంచి 25 వరకు పాలిసెట్ ఉచిత శిక్షణ

**-పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**



పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ

10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఏప్రిల్ 1వ తేదీ నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు పాలిసెట్-2024కు పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ శుక్రవారం తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పాలిసెట్‌లో అధిక మార్కులు సాధించడానికి అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే శిక్షణ కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల జనరల్ సెక్షన్ శాఖాధిపతి ఎస్.అలీహాఫ్ హుస్సేన్, ట్రిపుల్ యియియి శాఖాధిపతి ఎస్.సురేష్‌బాబు, సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి డా॥ఎన్.సులోచన సూచించారు. మహిళా విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్ సౌకర్యం ఉంటుందన్నారు.

## వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి

**- గవిమఠం ఆవరణంలో మృతదేహం గుర్తింపు**

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**



నాగార్జున మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు, స్థానికులు. ఇన్‌సెట్‌లో నాగార్జున

పట్టణంలోని గవిమఠ సంస్థానం ఆవరణంలోని నారద గద్ద మఠంస్వామి ఆలయ ప్రాంగణంలో మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన హరిజన పాల్తూరు నాగార్జున (35) అనే గొర్రెల కాపరి వడదెబ్బతో మృతి చెందాడు. నాగార్జున చిన్నముష్టూరుకు చెందిన వ్యక్తి గొర్రెలను మేపే వాడని సమాచారం. అవివాహితుడైన అతను వారం రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వచ్చినట్లు తెలుస్తుండగా మద్యం సేవించే అలవాటుతో అతను ఎండకు వడదెబ్బ బారినపడి గురువారం రాత్రి మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. విషయం తెలియగానే శుక్రవారం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి శవపరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## నవీన్‌నిశ్చల్‌తో సురంగాల శ్రీనివాసులు

**మడకశిర మార్చి 30 ప్రభాతవార్త;**



నవీన్ నిశ్చల్‌తో మాట్లాడుతున్న సురంగాల శ్రీనివాసులు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప హిందూపురం ఎంపి అభ్యర్థి శాంతమ్మల తరపున ప్రచారం చేయడానికి సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ మడకశిరకు విచ్చేశారు. ఈసందర్భంగా పట్టణంలోని మారుతినగర్‌లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వైకాపా నాయకుడు సురంగాల శ్రీనివాసులు సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ వైకాపా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించి ఈ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి పని చేస్తామని తెలియజేశారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం.. పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి, మార్చి 29 ప్రభాతవార్త**



కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి మండలం, హరియాన్ చెరువు గ్రామంలో గత రెండు రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన సీనియర్ టిడిపి నాయకులు నరసింహులు వారి కుటుంబ సభ్యులను, అలాగే ఈ మధ్యనే అనారోగ్యంతో మరణించిన బెల్లం చిన్న నాగమ్మవరాఇ కుటుంబ సభ్యులను స్థానిక మండల టిడిపి నాయకులతో కలిసి శుక్రవారం వారివారి నివాసాలకు వెళ్లి పరామర్శించి, అధైర్య పడకండి తెలుగుదేశం పార్టీ పరిటాల కుటుంబం మీకు ఎప్పుడూ అండగా ఉంటాదని కుటుంబ సభ్యులకు పరిటాల సునీత తెలియజేశారు.

# టీచర్ల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు శాశ్వత పరిష్కారం చూపాలి

## - యుఎప్‌పిఇటిడబ్ల్యూపి కో చైర్మన్ కరణం హరికృష్ణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 29 ప్రభాతవార్త

నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో శుక్రవారం ఫోర్టో ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్య వేదిక కో చైర్మన్‌గా ఎ న్నికైన రాష్ట్ర ఫోర్టో చైర్మన్ ఎన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జీతాలు ఏరోజు వస్తాయో తెలియక అయోమయానికి గురవుతున్నారని, చెబుతూ ఒకటవ తేదిన జీతా లు /పెన్షన్లచెల్లింపు చట్టబద్ధం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశ్శారు. సిపిఎస్ జిపిఎస్‌ల ద్వారా ఉద్యోగులకు సామాజిక భద్రత కరువు అవుతోం దన్నారు. ఓపిఎస్ సాధనే లక్ష్యంగా ఐక్య వేదిక పయనిస్తుందన్నారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రానికిచట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. 25వేల కోట్లకుపైగా పిఆర్‌సిడిఎ, ఏపి జిఎల్ఐ బకాయిలు ఉద్యోగ వర్గాలకు రావాల్సి ఉందని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. విద్యా రంగం లోని పోస్టులన్నీ కూడా బోధనా రంగంలో వారిచే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జేఎల్, డైట్, ఎస్‌సిఆర్‌టి, ఐఎఎస్ఈ లెక్చ రర్స్, ప్రిన్సిపాల్, డివైఇఒ, డిఇఒ, ఆర్జెడిలుగా ఉపాధ్యాయులకు మాత్ర మే పదోన్నతుల ద్వారా నియమించాలని కోరారు. వేలాది ఉపాధ్యాయుల పో స్టుల రద్దుకు కారణమైన 117 జీవో రద్దు చేయాలన్నారు. సిపిఎస్ ఉద్యో గులకు ఇవ్వాల్సిన కరువు భత్యం ఏరియర్స్, సిపిఎస్ మ్యాచింగ్ గ్రాంట్ వెం టనే పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాఉలు, ఉద్యోగులు పెట్టుకున్న లీవు ఏన్కాప్‌మెంట్, సరెండర్ లీవ్‌లను వెంటనే జమ చేయాలన్నారు. 12 పిఆర్‌సి ని సత్వర ప్రకటించి అమలు చేయాలన్నారు. సకాలంలో డిఏలు చెల్లింపు జరగాలన్నారు. పెన్షన్లకు ఎడిషనల్ క్వాంటం ఆఫ్ టెన్షన్ పూర్తి స్థాయిలో అమలు జరగాలన్నారు. మెరుగైన ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీం అమలు జరపాలన్నారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు చేయాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులకు సంస్థాగత సమస్యల పరిష్కారాన్ని నిమిత ం సర్వీస్ రూల్స్ రూపొందించాలని కోరారు. ఏపిఎస్ ఆర్‌టిసి ఉద్యోగుల విలీన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.


మాట్లాడుతున్న యుఎప్‌పిఇటిడబ్ల్యూపి కో చైర్మన్ కరణం హరికృష్ణ

పాత హెచ్‌ఆర్ఎ స్లాబ్‌లను పునరుద్దరించి కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కరణం హరికృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఫోర్టో జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ, జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకట్ నారాయణరెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివా సులురెడ్డి, డిటిడ బ్ల్యూటిఏ రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శిలు పెద్దన్న, పిడుగు శ్రీని వాసులు, ఎస్‌డ బ్ల్యూటిఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు విజయ లక్ష్మి, శోభామని, ఎస్ ఎల్‌టిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల పర్తి శివానందరెడ్డి, ఎస్‌టిఏ రాష్ట్ర కార్యదర్శి రామావత్ నారా యణనాయక్, ఏపిఎస్ ఏపిఏ రీజనల్ కోఆర్డినేటర్ నరసి ంహారెడ్డి, కెటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈరాలప్ప, బిసిటిటుయు రాష్ట్ర అధ్యక్షులు బీరప్ప, అపస్ రాష్ట్ర నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఎర్రిస్వామి, ఏపిజిఇఏ అనంతపురం, సత్తసాయిజిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు గోపికృష్ణ, రామా నాయక్, భాస్క ర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి సంఘం జిల్లా అధ్య క్షులు జయరాంరెడ్డి, స్కూల్ అసిస్టె ంట్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, బిటిఏ ఓబులేసు, ఆర్‌ఇఎప్ నాయకులు రాధాకృష్ణ, నారాయణనాయక్, ఎన్‌టిఏ నాయకులు పివి శ్రీనివాసులు, మురళీధర్ మూర్తి, రాంభూ పాల్‌రెడ్డి, రవిశంకర్, ఖాజావలి, రామకృష్ణారెడ్డి, కృష్ణ, రాఘవేంద్ర, సత్య నారాయణ, అశోక్, జితేంద్ర, వెంకటరమణ, మోయిన్, అహ్మద్, వెంకటేష్ బాబు, వేణుగోపాల్, అనిత, మోహన్, శ్రీనివాసులు ఏ.ఆదిశేష య్య, కొం డారెడ్డి, వెంకటేశ్వర ప్రసాద్, సుజాత, శ్రీవాణి, కృష్ణమూరి, ఎస్ఎల్‌టిఏ నాయకులు ఆదిశేషయ్య, వేణు గోపాల్, తులసిదాస్, ఆదిమూర్తి, ఏపి ఎస్ఏ పిఏ ప్రభాకర్, శ్రీనివాసులు, డిడబ్ల్యూటిఏ వెంకటేష్, బిసిటియు ఉమా మహేశ్వర్, కిష్టప్ప, నాగరాజు, శివమూర్తి, కెటిఏ శ్రీనాథ్, గంగాధర్, ఐఇఆర్‌టి శ్రీధర్, మాధవ, ఆరీఫ్ తదితరులు 200పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు టిడిపిదే.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం తధ్యం

## - గుమ్మనూరు జయరాంకు టికెంట్ కేటాయింపుపై టిడిపి శ్రేణుల సంబరాలు

పామిడి, మార్చి 29 ప్రభాతవార్త

భవిష్యత్తు టిడిదే అని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం తద్యం అని గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి జోష్యం చెప్పారు. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంకు గుంతకల్లు అసెంబ్లీ టికెట్ కేటా యించటంపై హర్షం వ్యక్తం చేసిన టిడిపి శ్రేణులు శుక్రవారం పట్టణం లోని ఎన్టీ ఆర్, అంబేద్కర్ విగ్రహాల ముందు పెద్దఎత్తున బాణాసంచాను పేలుస్తూ సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబా బునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాద్యం అవుతుందన్నారు. తెలుగుదే శంపార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్-6 పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నా రు. పార్టీ నిర్మాణం.. కార్యకర్తల సంక్షేమం మా బాధ్యత అని రాబోవు ఎన్ని కల్లో టిడిపి అధినేత చంద్ర బాబునాయుడు ఆశీస్సులతో గుం తకల్లు అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్న మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంను గెలి పించాలని పిలువునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయ కులు పసుల నాగరాజు, ప్రతా ఫ్, శ్రీరాములు, సుంకప్ప, శ్రీని వాసులు, రమేష్,కుమార్, రం గనాయకులు, రవి, జనసేన పార్టీ అధ్యక్షులు ధనుంజయ, బిజెపి అధ్యక్షులు అంజినాయక్, ఆ యాపార్టీల శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


సంబరాలు చేసుకుంటున్న టిడిపి శ్రేణులు

## గ్రామంలో వేసవికాలంలో నీటీ సమస్య తలెత్తకుండా చర్యలు - చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివశంకర్.

అనంతపురం రూరల్, మార్చి29ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీలోని ప్రజ లు ఎవరు వేసవి కాలంలో తాగు నీటీ సమస్యతో ఇబ్బందులు పడ కుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ శివ శంకర్ తెలిపారు. శుక్రవారం చిన్నంపల్లి పంచాయితీలోని సజ్జలకాలువలో ఉన్న బోరులోని పైపులు తు ప్పుపట్టీ బోరు నుంచి నీరురాక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో తుప్పు పట్టీన పైపులను తొలగించి బోరులో నూతన పైపులు వేయించి ప్రజల నీటీ సమస్యను లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.


గ్రామం లోని బోరును శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ శివశంకర్

## ఆలమూరు గ్రామ క్లాప్ మిత్రను విధుల నుంచి తొలగింపు - పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి

అనంతపురం రూరల్, మార్చి29ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామ పంచాయితీ లో క్లాప్ మిత్రగా పనిచేస్తున్న జెన్నె హరి తెలుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా గ్రామంలోని కొంత మంది వ్యక్తులు ఈ విష య ంను సి విజిల్‌కు ఫిర్యాదు చేయ డంతో రాప్తాడు ఆర్ఓ సంపత్‌బాబు జెన్నె హరిని విధులు నుంచి తొలగిం చాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు క్లాప్ మిత్రగా పనిచేసే జెన్నె హరిని విధుల నుంచి తొలగిం చడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి తెలిపారు. గ్రామంలోని సచి వాలయ సిబ్బందికాని, వలంటర్లు కాని,కాంట్రాక్ట కింద పనిచేసే సిబ్బంది ఎవరైన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నరాదని ఎన్నికల కోడ్ విరుద్దంగా పాల్గొంటే వారిపైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని ఆయన తెలిపారు.


టిడిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న క్లాప్ మిత్ర జెన్నె హరి

## .ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించుకుందాం

రాప్తాడు, మార్చి 29 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గాన్ని అతలాకుతలం చేసిన పరిటాల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో కూడా ఓడించి, 2019లో మాదిరిగానే ఎమ్మెల్యేగా తోపు దుర్తిని గెలిపించుకుని నియోజ వర్గం అభివృద్ధికి కృషి చేద్దామని మండల నాయకులు ఎంపిపి చిట్రెడ్డి జయ లక్ష్మి సత్య నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బోయ రామాం జినేయులు, జడ్పిటిసి పసుపుల హేమావతి, మండల కన్వీనర్ జూటూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

## విస్తృతంగా వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్ఎస్ టీం

కూడేరు, మార్చి 29 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంఒలని అనంత వెంకటరామిరెడ్డి కాలనీ లో ఎన్నికల్లో భాగంగా ప్రత్యేక చెక్‌పోస్టు జాతీయరహదారిపై శుక్రవారం విస్తృతంగా మండు టెండలో భారీగా వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ ఎస్‌టీం సూపర్‌వైజర్ రాజ శేఖర్ ప్రయాణికులతో మాట్లా డుతూ.. వాహ నాలలో ప్రయాణ ంచేసేటప్పుడు 50వేల రూపాయ లకు మించి నగదును తీసు కెళ్లకూడదని, తప్పనిసిరగా తీసుకెళ్లే లాగా ఉంటే నగదుకు సంబం ధించిన తగిన ఆధా రాలు దగ్గర ఉంచుకోవాలని, లేని పక్షంలో నగదుతోపాటు వాహ నాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఎస్‌టీం సూపర్‌వైజర్ రాజశేఖర్ ప్రయా ణికులకు వాహనదారులకు తగు సూచనలు తెలియజేశారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఎస్‌టీం

# అన్ని సీపీఎస్ డబ్ల్యూ పథకాలను పూర్తిగాపనిచేసేలా చర్యలు తీసుకోండి

## - నీటి వృథానుఅరికట్టి నీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించండి - ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో ఎంపిడిఓ తనిఖీలు చేయాలి - అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్‌అరుణ్‌బాబు

కదిరి, మార్చి 29 ప్రభాతవార్త

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చేతిపంపుల మర మ్మతులు గుర్తించి త్వరితగతిన పూర్తిచే యాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశిం చారు. శుక్రవా రం సాయంత్రం కదిరి మున్సిపల్ సమావేశ భవనంలో కదిరి డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధికారు లతో, తాగునీటి ఎద్దడి నివారణతో, ఉపాధిహామీ పనులపై ఎన్నికల ప్రవర్తన నియమా వళిపై లక్ష్మినరసిం హస్వామి రథోత్సవంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాగు నీటి కోసం సరఫరా చేసే నీటిని ఇతర అవసరాలకు వాహనాలు, ఫ్లోర్లు శుభ్రం చేయడం, గార్డెన్లు వాడకం వంటి వాటికి వినియోగించరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే కొళాయిల ద్వారా నీటిని వృథా పోనీయకుండా చేయడంపై తాగునీటిని పొదుపుగా వాడుకునేందుకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేఉదకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సిపిడబ్ల్యూఎస్ స్కీమ్‌లు అన్ని సక్రమంగా పని చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశిం చారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు కార్యచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామీణ స్థాయిలో చేతి పంపుల మరమ్మత్తులను గు ర్తించి 4 గంటల్లోపు మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది, ఆర్‌డబ్లూ ్యఎస్ అధికారులు సమన్వయంతో పని చేసి నీటి ఎద్దడి లేకుండాచర్యలు తీసుకోవాలన్నారు. జాతీయగ్రామీణ హామీ ఉపాధి పథకంలో పని చేస్తున్న కూలీలకు ఈ వేసవి నుంచి కూలీ పెరిగిందని, వచ్చే నెల 1వ తేది నుంచి కొత్త వేతనం అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో రోజు రూ.272 అందుతున్న కూలీ 300లకు పెరగను ందని ప్రతిరోజు 7 గంటలు పని చేస్తే 300 రూపాయలు వస్తుందన్నారు. ఈ విషయాన్ని ఉపాధి హామీ అధికారులు కూలీలకు తెలియజేయాలని, ఉదయం 6 నుంచి 11 వరకు, సాయంత్రం సమయంలో పని చేస్తే ఉపాధి అందుతుందన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే ఉపాధఙ పనులను ఎంపిడిఓలు, ఉపాధి ఏపిడిఓలు పర్యవేక్షించాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలకు నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. కదిరి పట్టణంలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నేడు జరిగే ఖ్యాద్రి లక్ష్మినరసింహస్వామి రథోత్సవానికి పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకచర్యలు చేపట్టానలి దేవస్థానం అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలోకదిరి ఆర్డిఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరన్‌కుమార్, ఆలయ ఈఓ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్లూ ్యఎస్ఈ ఇ.వెంకటరమణ, జిడబ్ల్యూఎంపిడి విజయప్రసాద్, వివిధ మండలాలకు చెందిన ఎంపిడిఓలు, తహాశీల్దారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌అరుణ్‌బాబు


సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

# అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 42వ ఆవిరార్భవ వేడుకలు

అనంతపురం అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం అనంతపురం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ..రానున్న అసెంబ్లీ పార్లమె ంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎక్కువ స్థానాలు తిరిగి చంద్రబాబు నాయు డు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యు న్నతి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్స వాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం అర్బన్ కార్లాయయంలో నందమూరి తారకరా మారావు చిత్రపటానికి అనంతపురం అర్బన్ మాజీఎ మ్మెల్యే వైకుం ఠం ప్రభాకర్‌చౌదరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. ఆంధ్రుల ఆరాధ్య దైవం యుగ పురుషుడు అన్న నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకి చెందుతుం దన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యర్థిని కోసం నిరంతరం కృషి చేసిన మహానీయుడు అని కొనియాడారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నందమూరి తారక రామారావు చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ప్రభాకర్‌చౌదరి

టిడిపి జెండాను ఎగురవేస్తున్న కాలవ శ్రీనివాసులు

# కొలిక్కి వచ్చిన టిడిపి అభ్యర్థుల జాబితా

**( మొదటి పేజీ తరువాయి )** జెసి మద్దతు దారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే స్థానానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కమ్మూరు నాగరాజు, మాజీ జడ్పి చైర్మెన్ పూల నాగరాజు, ప్రొఫెసర్ రాజేష్ తదితరుల పేర్లు బలంగా వినిపించాయి. గ్రాడియేట్ల ఎమ్మెల్సీ స్థానానికి కమ్మురి నాగ రాజు మంచి ఓట్లు తెచ్చుకున్నప్పటికీ ఇప్పుడు టికెట్ దక్కలేదు. అనంత పురం అర్బన్‌స్థానానికి టిడిపి అభ్యర్థిగా దగ్గుపాటి ప్రసాద్‌కు టిడిపి టికెట్ దక్కింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన దగ్గుపాటి ప్రసాద్ గతం లో రాప్తాడు మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా పని చేశారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పి పారిశ్రామిక వేత్తగా రాణించారు. గత కొన్నేళ్లుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగాఉన్నప్పటికీ దగ్గుపాటి ప్రసాద్‌కు టికెట్ దక్కడం విశేషం. అనంతపురం అర్బన్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేరు బలంగా వినిపించింది. చివరినిమిషంలో ప్రభాకర్‌చౌదరికి కూడా టికెట్ దక్కలేదు. అనంతపురం అర్బన్ స్థానానికి టిడిపి సీనియర్ నాయకుడు గడ్డం సుబ్రహ్మణ్యం తనయుడుఎద్దుల లలిత్, మాజీ రాజ్య సభ సభ్యులు కెఎం సైఫుల్లా తనయుడు కెఎం జకీవుల్లా, టిడిపి నాయకుడు సుధాకర్‌నాయుడు సతీమణి భావన కొండవీటి కూడా తీవ్రంగా టికెట్ కోసం ప్రయత్నించినప్పటికీ వారికి నిరాశ ఎదురైంది. గుంతకల్లు శాసనసభ స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్ర గౌడ్, టిడిపి సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి, యాదవ్, తదితరులు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించి నప్పటికీ అందరూ ఊహించినట్లుగానే కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గానికి చెందిన మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు టిడిపి టికెట్ లభించింది. గుమ్మనూరు జయరామ్‌కు టికెట్ ఇవ్వవద్దని నిరసనలు కొనసాగినప్పటికీ టిడిపి అధిష్టాన వర్గం గుమ్మనూరు జయరామ్‌కే టికెట్ ఇవ్వడం విశేషంగా చెప్పవచ్చు.

# పెన్షన్ల పంపిణీ అత్యంత జాగ్రత్తగా చేపట్టాలి

**( మొదటి పేజీ తరువాయి )** వాలంటీర్లు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ సొమ్ము పెన్షన్ దారునికి పంపిణీ చేయాలని, పెన్షన్ పంపిణీ చేసే సమయంలో ఫోటోలు, వీడియోలు రికార్డు చేయరాదన్నారు. పెన్షన్ల పంపిణీలో రాజకీయ నాయకులు, ఇతర వ్యక్తుల ప్రమేయం లేకుండా పంపిణీ చేయాలన్నారు. సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు ఎంసిసి సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ఆథరైజేషన్ లెటర్‌లో ఎంత నగదు వుంటే అంత నగదును వాలంటీర్లు తీసుకెళ్లాలని, అదనపు నగదు వుండరాదన్నారు. ఎక్కువ నగదు వుంటే దానిపై చర్యలు తీసుకుని సీజ్ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**పిడిఎస్ బియ్యం పంపిణీ ప్రతిష్టంగా జరగాలి :** పిడిఎస్ బియ్యం పంపిణీకి సంబంధించి ఎండిఒ ఆపరేటర్లు, డీలర్లపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని, ఎక్కడైనా ఎంసిసి ఉల్లంఘనలు జరిగితే ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ఉల్లంఘనల కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ఆపరేటర్లు, డీలర్లకు తెలియచేయా లన్నారు. రేషన్ షాపు డీలర్లతో మండల డివిజన్ స్థాయిలో తహాశీల్దార్, సిఎస్‌డిటిలు సమావేశాలు నిర్వహించి బియ్యం పంపిణీపై సూచనలు ఇవ్వాలన్నారు.

**ఉపాధి హామి పనుల కల్పనపై ఎంపిడిఒలు ప్రత్యేక దృష్టి సారించాలి :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల కల్పనపై ఎంపిడిఒలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం రోజుకు 272 రూపాయలు కూలీలకు వేతనం అందిస్తుండగా ఏప్రిల్ 1 నుండి 28 రూపాయలు పెంచి 300 రూపాయల వేతనం వచ్చేలా కేంద్రం చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ విషయంపై కూలీలకు తెలియచేసి ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి :** జిల్లాలో తాగునీటి సమస్యకు సంబంధించి జిల్లా, పట్టణ, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లకు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నేటి రథోత్సవంలో అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

**( మొదటి పేజీ తరువాయి )** కదిరి, మార్చి 29 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో (నేడు) శనివారం జరగనున్న శ్రీ లక్ష్మినరసింహస్వామి రథోత్సవ భద్రత ఏర్పాట్లను శుక్రవారం అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ మాధవ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం డిఐజి, ఎస్పీలు శ్రీ లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయిం చారు. తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు, సిబ్బ ందతో కలిసి రథోత్సవ ప్రాతాన్ని పరిశీలించారు. అనంతరం డిఎస్పి శ్రీలత, సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బందితో సమావేశమై సమీక్ష నిర్వహించారు. భద్రతా పరమైన ఎలాంటి ఆటంకాలు లేకుండా రథోత్సవం కొనసాగే ప్రాతం నుంచి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, అధికారులకు సూచించారు. గత అనుభవాలను పోలీసులు దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లుచేయాలన్నారు. బందోబస్తు విధులను గురించి అధికారులకు డిఐజి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ.. 30న శనివారం రోజున రథోత్సవ వేడుకలకు జరగనున్న నేపథ్యంలో ఈ వేడుకలకు పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుండే కాక కర్ణాటక, తమిళనాడు నుంచి వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా పరమైన అన్ని ఏర్పాట్లను చేసి సులభంగా స్వామి వారిని దర్శనం చేసుకునే విధంగా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రథోత్సవం ఏర్పాట్లలో తగినంత భద్రత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి అసాంఘీక శక్తులకు తావు లేకుండా గట్టి నిఘాఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి నాగభూషణం, డిఎస్‌పి శ్రీలతతోపాటు, సిఐలు, హేమంత్‌కుమార్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, మోహన్, ఎస్ఐలు, సిబ ్బంది పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్యే టికెట్ల ప్రకటనతో భగ్గుమన్న అనంత




నగరంలోని పలు చోట్ల నిరసనలు వ్యక్తం చేస్తున్నదృశ్యాలు

**( మొదటి పేజీ తరువాయి )** క్యాలెండర్లను కాల్చివేశారు. వందలాది మంది పార్టీ కార్యకర్తలు నాయ కులు అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నివాసానికి చేరుకుని పెద్ద ఎత్తున చంద్రబాబు డౌన్‌డౌన్, లో కేష్ డౌన్‌డౌన్ అంటూ నిరసనలు తెలిపారు. నగర పార్టీ అధ్యక్షులతో సహా పార్టీ క్యాడర్‌మొత్తం రాజీనామాలు చేసి పార్టీ అధ్యక్షునికి పంపారు.

**రాజీనామా చేసిన 395 మంది :** అనంతపురం అర్బన్ టికెట్టు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి కేటాయించినందున నిరసనగా, పార్టీ క్యాడర్ మొత్తం రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు పంపారు.

రాజీనామా చేసిన వారిలో నగర పార్టీ అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్‌తోఆపటు ప్రభాకర్‌చౌదరికి 12 మంది క్లస్టర్‌ఇన్‌చార్జ్‌లు, 277 బూత్ ఇన్‌చార్జ్‌లు, 50 మంది డివిజన్ అధ్యక్షులు, 56 మంది యూనిట్ ఇన్‌చార్జ్‌లు రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడికి పంపారు.

**సొమ్మసిల్లిన పార్టీ కార్యకర్తలు :** అనంతపురం అర్బన్ పార్టీ టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించకపోవడంతో పార్టీ కార్యకర్తలు పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. ఇందులో ఇద్దరు కార్యకర్తలు పాయిజన్ తాగగా వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి శని వారం మీడియాతో మాట్లాడుతూ.. తన కార్యచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు.

# రాజకీయం అంటే సేవగా భావించిన ఎన్టీఆర్

## - టిడిపి ఆవిర్భావ వేడుకల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

కదిరి, మార్చి 29 ప్రభాతవార్త

రాజకీయమంటే సేవగా భావించిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామా రావు అని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ప్రజాగళం యాత్రలో భాగంగా జిల్లా పర్యటనలో ఉన్న చంద్ర బాబు కదిరిలో శుక్రవారం టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి శ్రేణుల మధ్య భారీ ఎత్తున కేక్‌కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ.. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవలు చేయడమని ఎ న్టీఆర్ నిరూపించారన్నారు. 1982లో మహనీయుల స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆయన గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఓటర్లుగా కాకుండా రాజకీయాలను శాశించే స్థాయికి వె ళ్లాలన్న ఉద్దేశ్యతో అణగారిన వర్గాకలు రాజకీయ గుర్తింపు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కదిరి టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు బంగారు కృష్ణమూర్తి, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

# అన్నివర్గాల ప్రజలకు అండ తెలుగుదేశం జండా..!

### - ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ - ఉరవకొండలో అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం - పార్టీ వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళి

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

అన్నివర్గాల ప్రజలకు అండ తెలుగుదేశం పార్టీ జండా అని ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం వైభవంగా జరిగింది. పట్టణంలోని 11వ వార్డు పార్కు ఆంజినేయస్వామి ఆలయంవద్ద ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూర్తి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి పూజలు నిర్వహించగా పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంగా తెలుగుదేశం పార్టీను ఎన్టీఆర్ 1982 మార్చి 29న స్థాపించారని కేవలం 9 నెలల్లోనే రాష్ట్రంలో అధికారంను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించారన్నారు. ఆ తరువాత ఆయన మూడు ధపాలుగా 7 సంవత్స రాలపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఆతరువాత పార్టీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు 1995 నుండి 2004 వరకు ఏకధాటిగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాలు పనిచేసి అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా కొనసాగిన వ్యక్తిగా పేరు గడించారన్నారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చివరి ముఖ్య మంత్రిగా కూడా పని చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ 42 సంవత్సరాల ప్రస్థానంలో 21 సంవత్సరాలపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండటం విశేషమన్నారు. బలమైన క్యాడర్, అంకితభావం కల్గిన కార్యకర్తలు కల్గిన పార్టీగా నిలిచిపోయిందని ఈ ఎన్నికల్లో పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయ భాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, నాయకులు వి. సుంకరత్నమ్మ, పి.రాజేష్, ప్యారం కేశవా నంద, నెట్టం రాంబాబు, యర్ర గుంట్ల వెంకటేష్, యేళ్ళ తిమ్మప్ప, దండా క్రిష్ణప్రసాద్, చందా రాము, పాల గోవిందు, డి.సాధిక్, శంకర సుదర్శన్, ఈడిగ వేణుగౌడ్, ఖాధర్‌బాషా, నెరమెట్ల శ్రీధర్‌రెడ్డి, యం.రామాంజినేయులు, యం.వరప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

# ప్రజా ద్రోహి మెట్టు....మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:

రాయదుర్గం వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఏమాత్రం పనిచేయని అసమర్థుడు, ప్రజా ద్రోహి అని మాజీ మంత్రి, టిడిపి రాయ దుర్గం అభ్యర్థులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామంలో మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను మంత్రిగా ఉన్న సమయంలో అవులదట్ల ప్రజా నీకానికి మరియు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో గ్రామ ప్రజలు ఊహించని రీతిలో ఓ మహత్తరమైన కార్యక్రమం క్రిష్ణా జలాల ద్వారా ఆవులదట్ల మీదుగా కెనాల్ పనులు ప్రారంభించామని, తమ నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయననే విన్నవించి నిధులు తీసుకువచ్చి పనులు ప్రారంభించామని తదనంతరం వైసీపీ పార్టీ అధికారంలో వచ్చినప్పుడు ప్రస్తుతం వైసీపీ అభ్యర్థిగా ఉన్న మెట్టు గోవిందరెడ్డి ఏపిఐఐసి ఛైర్మెన్ హోదాలో ఉంటూ తన లక్ష్యాన్ని మరిచిపోయి తాను ప్రజలన్ని ఆదుకోవాలన్న ఇంకిత జ్ఞానం కూడా లేకుండా పనులు అర్థాంతరంగా ఉన్న కెనాల్ పనులను పూర్తి చేయకుండా ఏమాత్రం పట్టించుకోలేదని, ఏ మోహం పెట్టుకొని ఈ గ్రామంలో ఓటు అడుగడానికి వస్తాడని, గ్రామ ప్రజలందరూ ఆయన్ని చొక్కా పట్టుకొని ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పై ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఈ కెనాల్ పనులను పూర్తిచేసి రైతాంగాన్ని ఆదుకుంటామని, ఆవులదట్ల గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తామని, మీరంతా కలిసికట్టుగా ఉండి సైకిల్ గుర్తుకు ఓటువేసి తనను ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాటిల్ సదాశివరెడ్డి, పాటిల్ అజయ్‌రెడ్డి, తెలు గుదేశం పార్టీ నాయకులు కెంచాన పల్లి కోట్ల రవి, జనసేన నియోజకవర్గం ఇన్ చార్జ్ మంజునాథ, తెదేపా నాయకులు హేమ్లానాయక్, శివా నందనాయక్, వెంకటేష్ నాయక్, సర్పంచులు రాజశేకర్‌రెడ్డి, వన్నూరుస్వామి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారికి టిడిపి కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ

**30కుటుంబాలు టిడిపిలో చేరిక...**మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామానికి చెందిన వైసీపీ 30కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తెదేపా పార్టీ కండువా వేసి వారిని సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీఎంపిటిసి గేమీయానాయక్, రాజునాయక్, రాముడు నాయక్ వారితో పాటు 30కుటుంబాలు మండల కన్వీనర్ హనుమంతు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదేళ్ల పరిపాలనలో ఉన్న వైయస్ఆర్‌సీపీ పార్టీ ఏ మాత్రం అభివృద్ధి పనులు చేయకుండా ప్రజలను పట్టించుకోకుండా, ధరలు అధికంగా పెంచి ప్రభుత్వ పథకాలు కూడా ప్రవేశపెట్టకుండా ఉండటంతో పార్టీపై విసుగు చెంది తాము టిడిపిలో చేరినట్లు వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి.... మెట్టు

రాయదుర్గం, మార్చి 29 ప్రభాతవార్త:

గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని, ఫ్యాను గుర్తుకు ఓటువేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని నియోజకవర్గం వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాల వివరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకుంటు ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసీపీని ఆధరిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు పోతుందని, కావున ప్రజలు వైసీపీని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ ఛైర్మెన్లు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు అవర శివప్ప, పైతోట సం జీవ, శ్రీనివాసులు, పొరాళ్ల శివ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

# ప్రభుత్వంపై వ్యతిరేకత..టీడీపీపై సానుకూలత స్పష్టమౌతోంది..!

### - ఉచిత కుళాయిలంటూ రూ.5వేల నుండి 10వేలు వసూళు చేసుకున్నారు - చేనేత కార్మికులు, మైనార్టీ వర్గాలు ప్రభుత్వపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు - ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ - ఉరవకొండలో 2వ రోజు 10వ వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారం

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

ప్రభుత్వంపై వ్యతిరేకత..తెలుగుదేశం పార్టీపై సానుకూలత ప్రజలతో మమేకమై తిరుగుతున్నపుడు వారి మాటల్లో స్పష్టమౌతోందని ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ పట్టణంలో శుక్రవారం 2వ రోజు ఆయన 10వ వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత స్థానిక పార్కు ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారంటీలను వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మీడి యాతో మాట్లాడుతూ ఉరవకొండలో తాగునీటి సమస్యకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, అధికార పార్టీ నాయకుల నిర్ణయాలే కారణమన్నారు. ఐదేళ్ళ క్రితం వరకు పట్టణంలో క్రమం తప్ప కుండా రోజు విడిచి రోజు నీటి సరఫరా జరిగేదన్నారు. ఇప్పుడు ఉచితంగా ఇస్తున్నామంటున్న కుళాయిలకు 5 నుంచి 10వేల రూపాయలు డబ్బులు వసూళు చేసుకొంటున్నారని అవి ఏ ఖాతాలో కూడా కనబడటంలేదన్నారు. పట్టణానికి ఒక లీటరు నీటిని అదనంగా తీసుకువచ్చే ప్రయత్నం చేయని పాలకులు కొత్తగా కుళాయిలువేసి నీటి కొరతను మరింత సృష్టిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై చేనేతలు, మైనార్టీలు విసిగిపోయారని ఈ ప్రభుత్వం మాకేం చేసిందని ప్రశ్నిస్తున్నారన్నారు. ప్రభుత్వం మగ్గం ఓనర్లకు డబ్బులు ఇస్తూ కష్టపడి పనిచేసే కార్మికులమైన మాకు మొండి చేయి చూపుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తమకు ఉపాధి మార్గాలు చూపలేదని మైనార్టీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయ భాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, నాయకులు రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, పి.రాజేష్, ప్యారం కేశవానంద, నెట్టం రాంబాబు, యర్రగుంట్ల వెంకటేష్, యేళ్ళ తిమ్మప్ప, దండా క్రిష్ణప్రసాద్, చందా రాము, పాల గోవిందు, డి.సాధిక్, శంకర సుదర్శన్, ఈడిగ వేణుగౌడ్, ఖాధర్‌బాషా, నెరమెట్ల శ్రీధర్‌రెడ్డి, యం.రామాంజినేయులు, కిలారి శ్రీనివాసులు, సుంకన్న, యం.వరప్రసాద్, యం.పెద్దన్న, రామకృష్ణ, లాలెప్ప, పల్లా నరసింహులు, అనీల్, రహంతుల్లా, ప్రభాకర్, ప్యారం భరత్ తదితరులు పాల్గొన్నారు.


మహిళలతో ఎమ్మెల్యే, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్


వృద్ధురాలితో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

# నూతన దంపతులను ఆశీర్వదించిన జెసీ ప్రభాకర్‌రెడ్డి, పేరం నాగిరెడ్డి

అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో

పెద్దవడుగూరు టిడిపి మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి కుమారుడు సతీష్‌రెడ్డి, శాన్వి మౌనిక వివాహం పురస్కరించుకొని శుక్రవారం తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసీ ప్రభాకర్‌రెడ్డి, తాడిపత్రి మాజీ మున్సిపల్ ఛైర్మన్ పేరం నాగిరెడ్డి, తాడిపత్రి నియోజకవర్గ టిడిపి నాయకుడు రవీంద్రారెడ్డి, ఆవులంపల్లి కేశవరెడ్డి, రాజు, గుత్తి అనంతపురం ప్రసాద్, హరినాథ్‌రెడ్డి, ఇటికనాల, శ్రీనివాస్‌రెడ్డి, మంగళ బాలరాజు తదితరులు వేర్వేరుగా వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించారు. నూతన దంపతులు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని వారు వేర్వేరుగా పామిడిలోని పెళ్ళి కుమారుడు స్వగృహానికి వచ్చి ఆశీర్వదించడం విశేషం. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మాజీ మండలాధ్యక్షురాలు కొండూరు లీలావతి కూడా పాల్గొన్నారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, తాడిపత్రి మాజీ మున్సిపల్ ఛైర్మన్ పేరం నాగిరెడ్డి

# నేటి బస్సుయాత్రకు తరలిరండి - ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో చేపట్టిన బస్సుయాత్రలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. షెడ్యూల్ మేరకు శనివారం సాయంత్రం 4 గంటలకు గుత్తి ఆర్ఎస్ నుండి చేపట్టాల్సిన బస్సుయాత్రలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. ఉదయం 10.30 గంటలకే బస్సుయాత్ర ప్రారంభమవుతుందన్నారు. తదుపరి నియోజకవర్గంలోని పామిడి మీదుగా యాత్ర కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

# నియోజకవర్గంలో గత చరిత్ర పునరావృతం అవుతుందా..లేనిపక్షంలో వైకాపా చరిత్ర తిరగరాస్తుందా

### - టిడిపి అభ్యర్థి ప్రకటనతో భగ్గుమంటున్న పార్టీ శ్రేణులు

గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాల కిందట ఆవిర్భామైనప్పటికి 1983 ఎన్నికల పిమ్మట గుత్తి (గుంతకల్లు) నియోజకవర్గంలో నూతన ఒరవడిని ఓటర్లు సృష్టించారు. ఒక దఫా ఎమ్మెల్యే అయిన వ్యక్తి వెంటనే తదుపరి ఓటమి పాలు కావడం..ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీనే అధికారం చేపట్టడం ఆనవాయితీగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం టిడిపి అధినేత చంద్రబాబు గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ స్థానాన్ని వైకాపా నుండి టిడిపిలో చేరిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంకు ఖరారు చేస్తూ ప్రకటించడంతో టిడిపి శ్రేణులు భగ్గుమంటున్నాయి. తేదేపా అధినేతతో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరిచిన వ్యక్తికి ప్రాధాన్యత ఎలా ఇస్తారంటూ పార్టీ వర్గాలు మండి పడుతున్నాయి. నియోజకవర్గం కేంద్రంలో ఎన్‌టిఆర్‌ను కీర్తిస్తూ అధినేత చంద్రబాబు అమ్ముడుపోయాడని నిందిస్తూ పార్టీ శ్రేణులు జెండాలు, ఫోటోలను తగలబెట్టారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్, సామాజికవేత్త పెరుమాళ్ల జీవానందరెడ్డి, జెడ్‌పి మాజీ ఛైర్మన్ కె.సి నారాయణ కుమారుడు కె.సి హరి, డాక్టర్స్ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పత్తి హిమబిందు పార్టీ టికెట్ కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారు. పార్టీ అధిష్టానం సైతం అభ్యర్థుల ఎంపికకై ఐవిఆర్ సర్వే ద్వారా ప్రజాసేకరణ చేపట్టింది. ఈ నేపథ్యంలో గుమ్మనూరు జయరాంకు వ్యతిరేకంగా నియోజకవర్గం వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తినప్పటికి ఆయనకే అధిష్టానం పట్టం కట్టిందని పార్టీ వర్గాలు ఆక్రోషిస్తున్నాయి. నియోజకవర్గంలో పార్టీ అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తులకు కాకుండా నియోజకవర్గేతర వ్యక్తి, టిడిపిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి టిడిపి టికెట్ కేటాయించడంతో రాజీ నామాకు సిద్ధమవుతున్నారు. ప్రతి పక్ష టిడిపిలో నెలకొన్న సంక్షోభంతో నియోజక వర్గంలో వైకాపా సంబరాలు చేసుకుంటోంది. నేడు గుత్తిలో ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రకు హాజరవుతున్న నేపథ్యంలో భారీ జనసమీకరణకు ఆ పార్టీ వర్గాలు సమాయత్తమవుతున్నాయి. మరోవైపు పార్లమెంట్ అభ్యర్థిని ఇదే సామాజిక వర్గానికి కేటాయించడంతో జె.సి వర్గీయుల మద్దతు స్థానిక టిడిపి నేతలకు లభించడం సందేహాత్మకమే. పార్టీ అభ్యర్థుల ఎంపిక పట్ల అధిష్టానం నిర్ణయం వల్ల టిడిపి నష్టపోయే ప్రమాదం వుందన్న అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. రెడ్‌బుక్‌లో నమోదైన జయరాం ప్రస్తుతం టిడిపిలో చేరగానే సచ్చీలితులు అయ్యారా అంటూ టిడిపి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. నేడు జరగబోయే బస్సు యాత్రలో టిడిపి అభ్యర్థి వ్యక్తిత్వం పట్ల సిఎం జగన్ ప్రశ్నించే అవకాశం లేకపోలేదని వైకాపా వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. గత నియోజకవర్గం చరిత్రను తిరగరాస్తూ మరోదఫా రెండవ సారి వైకాపా అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర తిరగరాయ బోతున్నారంటూ వైకాపా వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.


ఎమ్మెల్యే వైవిఆర్ ఫైల్‌ఫోటో



ఎమ్మెల్యే వైవిఆర్ ఫైల్‌ఫోటో

# వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని మాజీ టిడిపి ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడుకు అహ్వానం

### -కళ్యాణదుర్గం రాజకీయంలో అనూహ్య పరిణామం - వైకాపాలో చేరేందుకు ఉమామహేశ్వరనాయుడు సూత్రప్రాయంగా అంగీకారం

కళ్యాణదుర్గం, మార్చి 29 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ టిడిపి ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడును వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని జిల్లా వైఎస్అర్ కాంగ్రెస్ నాయకులు అహ్వానించిన సంఘటన స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. శుక్రవారం వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నియోజకవర్గ ఇన్‌ఛారి . ఎంఎస్అర్ రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి తదితరులు శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఉమమహేశ్వరనాయుడు గృహానికి వెళ్లి చర్చలు జరిపారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేసినా టిక్కెట్టు ఇవ్వకపోవడంతో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయాలని యోచిస్తున్న సందర్భంలో వైకాపా నాయకులు తమ పార్టీలోకి రావాలని, సముచితస్థానం, గుర్తింపు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. టిడిపి నేతగా నిజాయితీగా పనిచేసిన తన కృషిని సొంతపార్టీ గుర్తించకపోయినా తాను విమర్శించిన వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ తన ఇంటికి వచ్చి పార్టీ కోసం పనిచేసిన తన కృషిని, నిజాయితీని గుర్తించి పార్టీలోకి అహ్వానించడాన్ని ఉమామహేశ్వరనాయుడు స్వాగతించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం 40 సంవత్సరాలుగా ఎంతో క్రమశిక్షణ కల్గిన నాయకుడుగా, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సమర్థవంతంగా పనిచేసి, రాష్ట్రస్థాయిలో తొలి 10 ర్యాంకుల్లో స్థానం సంపాదించానని, అన్ని సర్వేల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచిన నేతగా గుర్తింపు పొందానని, తనకే టిక్కెట్టు వస్తుందని అశిస్తున్న సమయంలో ఏనాడూ తెలుగుదేశం పార్టీ కోసం పనిచేయకుండా, కనీసం జండా కూడా పట్టుకోని శ్రీమంతుడు అమిలినేని సురేంద్రబాబుకు టిక్కెట్టు ఇస్తున్నట్లు ప్రకటన చూసి తీవ్ర అశ్చర్యానికి, అంధోళనకు గురి అయినట్లు పేర్కొన్నారు. తననే నమ్ముకున్న టిడిపి కార్యకర్తలకు, తన వెంటనడచిన పార్టీ శ్రేణులకు ఎలా సమాధానం చెప్పాల్లో తెలియక, కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్న సందర్భంలో తన నిజాయితీని, కృషి గమనించి వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తన ఇంటికి వచ్చి పార్టీలోకి అహ్వానించడాన్ని స్వాగతి స్తున్నట్లు పేర్కొన్నారు. అయితే తననే నమ్ముకున్న కార్యకర్త లతో చర్చించి త్వరలోనే క్రియాశీలక నిర్ణయాన్ని తీసుకుంటామని పేర్కొన్నారు. ఏది ఏమైనా ఎన్నికల సమయంలో ఇన్‌ఛార్జి స్థాయి నాయకుడు ఉమామహేశ్వ రనాయుడును సొంత పార్టీ టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తనకు ఇప్పటిదాకా కలుసుకోకపోయినా ప్రత్యర్థి పార్టీ నాయకులు కలుసుకుని పార్టీలోకి అహ్వానించిన సంఘటన రాజకీయంగా ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.


ఉమమహేశ్వరనాయుడుతో వైకాపాలోకి అహ్వానిస్తున్న వైఎస్అర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు

# కృష్ణ జలాలు అనంతకు వైఎస్ఆర్ చలవే

### - చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలు విశ్వసించరు - ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కృష్ణ జలాలు వస్తున్నాయంటే దివంగతనేత వైఎస్ఆర్ చలువ వల్ల మాత్రమే సాధ్యమవుతోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 22వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ లీలావతితో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో వుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించి రాన్నున ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకునే చంద్రబాబునాయుడు ఏనాడూ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పో లేదన్నారు. అధికారం కోసం ఎన్నికల సమయం లో ఆచరణకు సాధ్యం కాని హామీలను గుప్పించి అధికారంలోకి రాగానే వాటిని విస్మరించడం చంద్రబాబు నైజమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ రాయలసీమ అభివృద్ధి గురించి పట్టించు కోలేదని విమర్శించారు. సీఎంగా ఉన్న సమయంలో కృష్ణ జలాలను హంద్రీనీవా ద్వారా రాయల సీమకు తీసుకొస్తామని రెండు సార్లు శంకుస్థాపనలు చేయడమే కాకుండా సాగునీటి ప్రాజెక్టును తాగునీటి ప్రాజెక్టుగా మార్చిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ సాగునీటి ప్రాజెక్టుగా అనంత వెంకటరెడ్డి హంద్రీ నీవా ప్రాజెక్టు తీర్చి దిద్ది జీడిపల్లి వరకు తన హయాంలోనే అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ద్వారా కృష్ణ జలాలను అందించిన ఘనతను సాధించారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజా గళం ద్వారా జిల్లా ప్రజలను వంచించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన చేస్తున్న ప్రయత్నాలను, ఇస్తున్న బూటకపు హామీలను జిల్లా ప్రజలు ఎవరూ విశ్వసించే పరిస్థితి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

# అధైర్యపడొద్దు అండగా ఉంటా- మాజీ మంత్రి పల్లె

నల్లమాడ మార్చి 29 ప్రభాతవార్త,

తనని నమ్ముకున్న తెలుగుదేశం కార్యకర్తల కోసం ఎళ్ళవేళల అండగా ఉంటానని మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల బడవాండ్లపల్లికి చెందిన గంగులప్ప భార్య వెంకటలక్ష్మమ్మ క్యాన్సర్‌తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పల్లె రఘునాథరెడ్డి శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా బొగ్గలపల్లి గ్రామానికి చెందిన గంగులప్ప కుమారుడు రాజు గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పల్లె రఘునాథరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఆయా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు పల్లె రఘునాథరెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అది నా ఇంటి సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి అన్నివేళలా అండగా ఉంటానన్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ మైలేశ వశంకర, సలాంఖాన్, బుట్టినాగభూషణంనాయుడు, మైలేరామచంద్ర తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పల్లె రఘునాథరెడ్డి

# జన సంద్రంగా మారిన బ్రహ్మసముద్రం

**( మొదటి పేజీ తరువాయి )** మండంలోని రైతులకు భూగర్భ జలాలు పెరగడంతోపాటు అయకట్టు రైతులు పంటలు పండించుకోని బాగుపడతారని అన్నారు మండల వ్యాప్తంగా గ్రామాలకు వెళ్ళే రోడ్లు పరీదారుణంగా వున్నాయని పార్టీ అధికా రంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి చేసిప్రజలకు నిరూపించాలని అన్నారు. మండంలోని 16 పంచాయితీలలో అమిలినేని సురేంద్రబాబుకు 10వేల మెజారిటీ అందించి మండలం అభివృద్ధి జరిగేలా చేయాలంటే ప్రతిఒక్కరూ అమిలినేని సురేంద్రబాబుకు ఓటువేసి గెలిపించాలని అన్నారు. అనంతరం అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు నాపై ఇంత అభిమానం చూపించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మండల నాయకులు నాపై అభిమానం వుంచి నన్నుకోరిన భైరవానితిప్ప ప్రాజెక్టుకు సాగునీరు అందించే పనులను గెలిచిన తరువాత నాయకులు కోరిన పనులన్నీ నేరవేరుస్తానని అన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగావుంటూ వారికష్టాలనునాకష్టంగా భావించి వారిని అదుకోవడంతోపాటు కళ్యాణదుర్గం అభివృద్ధికి నోచుకోకుండా ఎంయల్ఏలు దోచుకోవడంమే ధ్యేయంగా పనిచేశారని నేనుఅలాకాకుండా అభి వృద్ధిఅంటేఏమిటి అన్నది కళ్యాణదుర్గం ప్రజలకు చేసిచూపిస్తాననిఅన్నారు. ఈకార్యక్రమంలో మాజి ఎంపిపిమంజుళ, మాజిసర్పంచ్‌లు తిమ్మప్పచౌదరి, దండు సత్యనారాయణ, హనుమంతప్ప, సుబాన్, మాజి వైస్ఎంపిపి చిత్తప్ప, విరుపాక్షిరెడ్డి, వెంకటేశులు, రాయల మంజునాథ, జితేంద్రగౌడ, వన్నూరుస్వామి, లింగన్న, సర్పంచ్‌లు సందీప్, వనితా మల్లికార్జున, సురేంద్ర, క్లస్టర్ ఇన్‌ఛార్జులు అంకే ఓబుళేషు, నాగరాజు, అన్నిమండలాల కన్వినర్‌లు, ముఖ్యనాయకులు, మండల వ్యాప్తంగావున్నకార్యకర్తలు, నాయకులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నిక దూరమైంది..ఖర్చు భారమైంది..!

**( మొదటి పేజీ తరువాయి )** ఖర్చులు, కార్యకర్తల వ్యయం, అనుచరగణాన్ని భరించడం ఎలా అనే ఆలోచనలో నాయకులు పడినట్లు తెలుస్తోంది.

**ః ద్వితీయ శ్రేణి నేతలను ప్రసన్నం చేసుకోవడానికి..!**

అధికార, ప్రతిపక్ష పార్టీల్లో కొందరు ద్వితీయశ్రేణి నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కొన్నిచోట్ల ద్వితీయ శ్రేణి నేతలు, సీనియర్ కార్యకర్తల మధ్య సమన్వయం లేమి ఎక్కువగా ఉంది. వీరందరినీ సమన్వపరచి ఏకతాటిపైకి తీసుకొని రావాల్సి ఉంది. తమ వెంట వచ్చే కొందరు కార్యకర్తలు, అనుచరులను సాయంత్రానికి సంతృప్తి పరచాలంటే చేతిలో సరుకుండాల్సి వస్తోందని ద్వితీయశ్రేణి నాయకులు చెబుతుండటంతో అభ్యర్థులు వీరి చేయి తడపాల్సివస్తోంది. అసంతృప్తితో అలకపూనేవారిని బుజ్జగించడానికి, వలస వచ్చేవారికి వలవేయడానికి చేయూతనందించి సర్దుబాటు చేసుకుంటున్నారు. వ్యతిరేకంగా ఉన్న ద్వితీయశ్రేణి నేతలు తమ పంతం ఇప్పుడే నెగ్గేదన్నట్లు బెట్టు చేస్తున్నా..నానా అవస్థలు పడి ప్రసన్నం చేసుకోవాల్సి వస్తోంది. పోలింగ్ త్వరగా జరిగిపోతే బాగుండేదని అభ్యర్థులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల తాడిపత్రి నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న వలసల్లో రూ. లక్షలు చేతులు మారుతున్నట్లు ప్రచారం జరగుతోంది. వంద ఓట్లు కూడా లేని ద్వితీయశ్రేణి నాయకులు రూ. లక్షలు డిమాండు చేస్తుంటే..ఆ డబ్బేదో ఓటర్లకు పంచినా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుంది కదా అని కూడా అభ్యర్థులు ఆలోచిస్తున్నటుల వాదనలు వినిపిస్తున్నాయి.

**ః గతంతో పోలిస్తే 40 శాతం అధికం..!** ఎన్నికల నిర్వహణకు ఇంకా 45 రోజుల సమయం ఉంది. గతంలో మొదటి విడతలోనే ఎన్నికలు జరిగిపోయాయి. ఈ సారి సుదీర్ఘ సమయం ఉండటంతో ప్రచారాలకు, ఓటర్లను తమవైపు తిప్పుకునేందకు అభ్యర్థులకు గతంలో కంటే 40 శాతం కంటే ఎక్కువగా ఖర్చవుతుందని పోటీదారులు అంచనా వేస్తున్నారు. ఇది కాకుండా ఎన్నికల ప్రక్రియ ఎక్కువ రోజులు కొనసాగుతున్న నేపథ్యంలో అదనంగా మరి కొంత ఖర్చవుతుందని చెబుతున్నారు. ఈ సారి ఎన్నికల నిర్వహణ తలకు మించిన భారమేనని నాయకులు గగ్గోలు పెడుతున్నారు.